క్లుప్తంగా

బూచేపల్లి ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిరావాలి

మద్దిపాడు: వైఎస్సార్‌ సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా ఈ నెల 4వ తేదీ దర్శి ఎమ్మెల్యే డాక్టర్‌ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని, ఈ కార్యక్రమానికి మద్దిపాడు మండలంలోని ఎంపీటీసీలు సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీగా తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు ఒక ప్రకటనలో కోరారు.

పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెడ్‌ క్రాస్‌ ప్రతినిధులు

ఒంగోలు టౌన్‌: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఇండియన్‌ రెడ్‌ క్రాస్‌ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని బాపూజీ మార్కెట్‌ కాంప్లెక్స్‌లో పనిచేసే 60 మంది పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు. ముందుగా కాంప్లెక్స్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెడ్‌క్రాస్‌ చైర్మన్‌ ప్రకాష్‌ మాట్లాడుతూ ప్రతి ఏటా గాంధీ జయంతి రోజు పారిశుధ్య కార్మికులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌ క్రాస్‌ మహిళా విభాగం కన్వీనర్‌ కోటేశ్వరమ్మ, కో కన్వీనర్‌ డాక్టర్‌ మజ్నూ, వైస్‌ చైర్మన్‌ డాక్టర్‌ వెంకటేశ్వర రెడ్డి, కో ఆర్డినేటర్‌ వీరలంకయ్య పాల్గొన్నారు.

తీరంలో పారిశుధ్య కార్యక్రమాలు

కొత్తపట్నం: గాంధీ జయంతి సందర్భంగా బుధవారం కొత్తపట్నం బీచ్‌ ప్రాంతంలో స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్‌ జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థులు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఒంగోలు నెహ్రూ యువకేంద్రం, భారత్‌ స్కౌట్స్‌ అండ్‌ గైడ్స్‌ నేతాజీ ట్రూప్‌ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బీచ్‌లో ఉన్న వ్యర్థాలు, ప్లాస్టిక్‌ కవర్లు, గ్లాసులు, సముద్రం నుంచి వచ్చే కళేబరాలు, చెత్త, నాచు మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. వీరితో పాటు ఒంగోలు క్విస్‌ ఇంజినీరింగ్‌ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు తీరంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నెహ్రూ యువ కేంద్రం యువజన అధికారి కమల్లా, భారత్‌ స్కౌట్స్‌ అండ్‌ గైడ్స్‌ జిల్లా ట్రైనింగ్‌ కమిషనర్‌ కొణిజేటి వెంకటేశ్వారావు, జిల్లా కోశాధికారి పి.వెంకట్రావు, గైడ్స్‌ టీచర్‌ పద్మశ్రీ, స్కౌట్‌ టీచర్‌ సీహెచ్‌ కోటేశ్వరరావు, జిల్లా స్టెప్‌ అధికారి శ్రీమన్నారాయణ, క్విస్‌ ఇంజినీరింగ్‌ కాలేజీ సిబ్బంది, స్కౌట్స్‌ అండ్‌ గైడ్స్‌ విద్యార్థులు పాల్గొన్నారు.

మహాలయ అమావాస్య సందర్భంగా తిలతర్పణాలు



తిలతర్పణాల కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణులు

ఒంగోలు మెట్రో: మహాలయ అమావాస్య సందర్భంగా ఒంగోలు అంజయ్యరోడ్డులోని ఆరామ క్షేత్రంలో ఆబ్దిక భవనంలో ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం తిలతర్పణం కార్యక్రమాన్ని నిర్వహించారు. పురోహితుడు రామకృష్ణ పర్యవేక్షణలో 30 మంది బ్రాహ్మణోత్తములు వారి పితృదేవతలకు తిలతర్పణం చేశారు. కార్యక్రమంలో ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు మహంకాళి శేషయ్య, మైనంపాటి సాయికుమార్‌, ఆరామక్షేత్ర ఆబ్దిక మేనేజర్‌ కొండపి సుబ్బారావు పాల్గొన్నారు.

అమ్మవారికి అమావాస్య పూజలు...

మహాలయ అమావాస్య సందర్భంగా బుధవారం నగరంలోని అమ్మవారి దేవాలయాల్లో అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, నీరాజనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీసులు అందుకున్నారు.

కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు వాటర్‌ ట్యాంకు సమీపంలో స్కూటర్‌ను కారు ఢీకొన్న ఘటనలో గ్రామానికి చెందిన శిరిపురపు కోటయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో అంబులెన్స్‌లో క్షతగాత్రుడిని మార్కాపురం జీజీహెచ్‌కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా కారు బోల్తా కొట్టడంతో అందులో ఉన్నవారికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.

జాతిపితకు ఘన నివాళులు



మద్దిపాడులో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, అధికారులు, నాయకులు



చీమకుర్తి వాసవీక్లబ్‌ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు



జిల్లా గ్రంథాలయంలో...

ఒంగోలు సబర్బన్‌: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఒంగోలు రంగారాయుడు చెరువు వాకర్స్‌ సంఘం సభ్యులు చెరువుకట్టపై ఉన్న మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి మహాత్ముని సేవలను కొనియాడారు. ఒంగోలు వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న పైనం మల్లికార్జునరావు, కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్‌ దాన్‌, మీరావలి, వెంకటరావు, బంగారయ్య, దాసరి పేరయ్య, శ్యాం, వెంకట్‌, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ ఒంగోలు ఎలైట్‌ సిటిజన్స్‌ ఆధ్వర్యంలో...

ఒంగోలు: లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ ఒంగోలు ఎలైట్‌ సిటిజన్స్‌ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్కులో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలు, స్వాతంత్ర్యం కోసం శాంతియుతంగా ఆయన నడిచిన మార్గం, తదితర విషయాలను గుర్తుచేసుకున్నారు. ముఖ్యఅతిథిగా క్లబ్‌ ఫౌండర్‌ కూరపాటి రమేష్‌, ఆత్మీయ అతిథిగా జోన్‌ చైర్మన్‌ నైనాల రామకృష్ణ హాజరవగా, క్లబ్‌ అధ్యక్షుడు ఈదర వెంకటేష్‌, ప్రధాన కార్యదర్శి పార్థసారథి, కోశాధికారి లక్ష్మణస్వామి, క్లబ్‌ పూర్వ అధ్యక్షుడు తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్దన్‌, తాత అశోక్‌, క్లబ్‌ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో...

ఒంగోలు టౌన్‌: జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్‌ పి.పేరయ్య, సిబ్బంది కృష్ణవేణి, సంపూర్ణమ్మ, శివకుమారి, అనిల్‌బాబు, సందీప్‌ పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...

సంయుక్త కిసాన్‌ మోర్చా జిల్లా కన్వీనర్‌ చుండూరి రంగారావు, ప్రజా సంఘాల నాయకులు ఒంగోలు బాపూజీ కాంప్లెక్స్‌ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఓపీడీఆర్‌ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుదాకర్‌, సీపీఐ ఎంఎల్‌ రెడ్‌స్టార్‌ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, రైతు నాయకులు వెంగయ్య, ఆవుల సుబ్రహ్మణ్యం, పిన్నిక శ్రీనివాస్‌, కొమ్ము రాజేంద్ర పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు వెలకట్టలేనివి...

నాగులుప్పలపాడు: దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి అని నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్‌ అన్నారు. గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో వారి చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించారు. ఉప్పుగుండూరులో వాసవీ క్లబ్‌ ఆధ్వర్యంలో వాసవీ క్లబ్‌ ఇంటర్నేషనల్‌ ఉపాధ్యక్షుడు కొంజేటి సురేష్‌ గాంధీజీకి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో అమరా వేణు, పోలీస్‌ సిబ్బంది పాల్గొన్నారు.

బాపూజీకి ఘన నివాళులు...

మద్దిపాడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాపూజీని ప్రతి నిత్యం స్మరించుకోవాలన్నారు. స్వాతంత్ర్యాన్ని అహింసా మార్గంలో సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు దేవదాసు, ప్రభాకర్‌, సర్పంచ్‌లు రామాంజనేయులు, మాజీ సర్పంచ్‌ పిట్టల ఆంజనేయులు, ఎంపీడీఓ కార్యాలయ అధికారులు సుబ్బారావు, శ్రీవాణి, మండవ అప్పారావు, మోరబోయిన సంజీవరావు, జవ్వాజి లక్ష్మీనారాయణ రెడ్డి, సంజీవరావు, సన్నపురెడ్డి రమణమ్మ, ప్రసన్నాంజనేయరెడ్డి, శ్రీకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ ఆశయాలు యువతకు ఆదర్శనీయం...

చీమకుర్తి: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు యువతకు ఆదర్శనీయమని లయన్స్‌క్లబ్‌ వ్యవస్థాపకుడు డాక్టర్‌ బీ జవహర్‌ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం చీమకుర్తిలో లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు చిరుద్యోగులను సత్కరించి నూతన వస్త్రాలు అందించారు. పలు ప్రభుత్వ పాఠశాలలకు లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో విద్యాప్రమాణాలు మెరుగుపడేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాసవీక్లబ్‌ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ జిల్లా అధ్యక్షుడు చలువాది బదరీనారాయణ, చలువాది రమేష్‌, నూనె హేమసుందర్‌, స్థానికులు పాల్గొన్నారు.



నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్‌లో మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎస్సై శ్రీకాంత్‌



ఉప్పుగుండూరులో నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్‌ సభ్యులు



బాపూజీ కాంప్లెక్స్‌ వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

చీమకుర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో...

చీమకుర్తి మున్సిపాలిటీలో ఇద్దరు పారిశుధ్య కార్మికులను మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ గోపురపు రాజ్యలక్ష్మి, కమిషనర్‌ రామకృష్ణతో పాటు కౌన్సిలర్లు తప్పెట బాబూరావు, భీమన వెంకట్రావు, సోమా శేషాద్రి, మేకల యల్లయ్య ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. బండ్లమూడి గ్రామంలో స్థానిక రిటైర్డ్‌ టీచర్‌ గుర్రం దామోదర్‌ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతనూతలపాడులో వాసవీక్లబ్‌ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు

వైఎస్సార్‌ సీపీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో...

ఒంగోలు: వైఎస్సార్‌ సీపీ సాంస్కృతిక విభాగం జోనల్‌ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బొట్ల సుబ్బారావు మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కృషి చేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలకు అందించారని వివరించారు. వైఎస్సార్‌ సీపీ ప్రచార కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్‌ మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, గ్రామాల అభివృద్ధికి 2019 నుంచి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ, వలంటర్ల వ్యవస్థలతో ప్రజల వద్దకే అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పని లేకుండా చేశారన్నారు. కార్యక్రమంలో 14వ డివిజన్‌ కార్పొరేటర్‌ ఇమ్రాన్‌ఖాన్‌, బీసీ సెల్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావలి శివప్రసాద్‌, నగర మైనార్టీ విభాగం అధ్యక్షుడు మీరావలి, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి రమణమ్మ, 33వ డివిజన్‌ అధ్యక్షుడు జేమ్స్‌, 16వ డివిజన్‌ అధ్యక్షుడు భాస్కర్‌, కుట్టుబోయిన కోటియాదవ్‌, జిల్లా నాయకులు కాశీరెడ్డి, రాజేశ్వరి, షరీఫ్‌, ఫణిదపు సుధాకర్‌, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌ క్లబ్‌ వ్యవస్థాపకుడు జవహర్‌



ఒంగోలు రంగారాయుడు చెరువు కట్టపై వాకర్స్‌ సంఘ సభ్యుల నివాళులు



గాంధీజీకి నివాళులర్పిస్తున్న లయన్స్‌క్లబ్‌ ఆఫ్‌ ఒంగోలు ఎలైట్‌ సిటిజన్స్‌ సభ్యులు



చీమకుర్తిలో మున్సిపల్‌ స్వీపర్లను సత్కరిస్తున్న చైర్‌పర్సన్‌, కౌన్సిలర్లు

పారిశుధ్య కార్మికులు నిజమైన హీరోలు

- స్వచ్ఛతా హీ సేవ–మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమంలో మంత్రి డోలా



పురస్కారాలు అందుకున్న పారిశుధ్య కార్మికులతో మంత్రి, కలెక్టర్‌, ఎంపీ, తదితరులు

ఒంగోలు సబర్బన్‌: పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్యకార్మికులే సమాజంలో నిజమైన హీరోలని రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఉత్తమ పారిశుధ్య కార్మికులకు పురస్కారాలు ప్రదానం చేశారు. స్వచ్ఛతా హీ కార్యక్రమం ముగింపు, జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. అహింస, స్వచ్ఛత గాంధీజీ చూపిన మార్గాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. కలెక్టర్‌ తమీమ్‌ అన్సారియా మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రతను చేతల్లో చూపిన వ్యక్తి గాంధీజీ అని గుర్తు చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్తులు, పీపీఈ కిట్లు అందించారు. ఉత్తమ సేవలు అందించిన 25 మంది పారిశుధ్య కార్మికులను సత్కరించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తొలుత ఫొటో ఎగ్జిబిషన్‌ను అతిథులు తిలకించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సెల్ఫీ పాయింట్లో ఫోటోలు దిగారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరపాలక సంస్థ మేయర్‌ సుజాత, కమిషనర్‌ వెంకటేశ్వరరావు, అధికారులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సన్మానం...

ఉత్తమ సేవలు అందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్లను కమిషనర్‌ వెంకటేశ్వరరావు, మేయర్‌ సుజాత ప్రత్యేకంగా సన్మానించారు. ఒకటో డివిజన్‌ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ ఎం.శ్రీనివాసులు, 4వ డివిజన్‌ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ కంకణాల ఆంజనేయులు సన్మానం అందుకున్నారు. మున్సిపల్‌ హెల్త్‌ ఆఫీసర్‌ ఎల్‌.మనోహరరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్‌ నూకతోటి పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఏజ్‌ గ్రూపునకు 20 ప్రాక్టీస్‌ మ్యాచ్‌లు



క్రికెట్‌ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న పీడీసీఏ జిల్లా అధ్యక్షుడు మోహన్‌దాస్‌, తదితరులు

- మరో నాలుగు చోట్ల సబ్‌ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రణాళిక
- ప్రకాశం జిల్లా క్రికెట్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు మోహన్‌దాస్‌

ఒంగోలు: ప్రతి ఏజ్‌ గ్రూపునకు 20 ప్రాక్టీస్‌ మ్యాచ్‌లు నిర్వహించడం ద్వారా క్రీడాకారుల సామర్థ్యాలను పెంచాలని నిర్ణయించినట్లు ప్రకాశం జిల్లా క్రికెట్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు నాగిశెట్టి మోహన్‌దాస్‌ అన్నారు. స్థానిక మంగమూరు రోడ్డులోని లార్డ్స్‌ మైదానంలో అండర్‌–14 జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు బుధవారం క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4 నుంచి కడప జిల్లాలో జరిగే అండర్‌–14 పోటీల్లో మంచి ప్రతిభచూపి విజేతగా నిలవాలని క్రీడాకారులకు ఆయన సూచించారు. నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత ఈ క్రికెట్‌ సీజన్లో అండర్‌–14, అండర్‌–19, అండర్‌–23, సీనియర్స్‌ టీ20, వన్డే, మల్టీడేస్‌ మ్యాచ్‌లు, ఉమెన్స్‌ అండర్‌–19, సీనియర్స్‌ మ్యాచ్‌లు నిర్వహించామని వివరించారు. వీటి ద్వారా అండర్‌–16, అండర్‌–19కి ఇద్దరు, అండర్‌–23కి ఒకరు, ఇద్దరు స్టాండ్‌బై కింద రాష్ట్ర జట్టుకు ఎంపికవడం అభినందనీయమన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఏజ్‌ గ్రూపునకు 20 ప్రాక్టీస్‌ మ్యాచ్‌లు నిర్వహించాలని, అన్ని వయస్సుల వారికి డ్రస్‌లు ఇవ్వాలని నిర్ణయించామని అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ప్రస్తుతం సబ్‌ సెంటర్లుగా పర్చూరు, మార్కాపురం, ఒంగోలు ఉన్నాయని, త్వరలోనే చీరాల, గిద్దలూరు, కందుకూరు, కనిగిరిలో కూడా సబ్‌ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్‌ సభ్యులు కొల్లా మధు, సాయికృష్ణ, ఏసీఏ కోచ్‌లు సుధాకర్‌, చంద్రశేఖర్‌, గ్రౌండ్‌ మెన్‌ అజయ్‌, క్రికెట్‌ క్రీడాకారులు పాల్గొన్నారు.

రాబోయే ఆర్థిక సంవత్సరానికి ఉపాధి పనులు గుర్తించాలి

- ఏపీడీ వెంకట స్వామి



ఏడుగుండ్లపాడు గ్రామ సభలో మాట్లాడుతున్న ఏపీడీ వెంకటస్వామి, సర్పంచ్‌ శిల్పసౌందర్య

మద్దిపాడు: రాబోయే 2025–26 ఆర్థిక సంవత్సరానికి లేబర్‌ బడ్జెట్‌ తయారు చేసుకోవాలని ఏపీడీ వెంకటస్వామి సూచించారు. బుధవారం మండలంలోని ఏడుగుండ్లపాడు, దొడ్డవరప్పాడు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అక్టోబర్‌ 2 నుంచి నవంబర్‌ 18వ తేదీ వరకూ గ్రామ సభలు నిర్వహించి ఉపాధి పనులు గుర్తించి ఆమోదించుకోవడం, అంచనాల తయారీని పూర్తి చేసుకోవాలని తెలిపారు. 78 రకాల పనులను ఏడుగుండ్లపాడు పంచాయతీ గ్రామ సభలో ఎఫ్‌ఏ చదివి వినిపించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు బెజవాడ రాము, శిల్పసౌందర్య, టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, ఏపీఓ ధనుంజయవర్మ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవీశరన్నవరాత్రులకు సర్వం సిద్ధం

- విద్యుత్‌ కాంతులతో అమ్మవారి దేవాలయాలు
- భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు



విద్యుత్‌ దీపాల కాంతులతో గంటాపాలెంలోని పార్వతమ్మవారి దేవస్థానం



పుష్పాలతో అలంకరించిన మిలిటరీ కాలనీలోని కనకదుర్గమ్మ దేవస్థానం

ఒంగోలు మెట్రో: దసరా పండుగను పురస్కరించుకుని ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న దేవీశరన్నవరాత్రులకు ఒంగోలు నగరంలోని ఆలయాల్లో ముస్తాబయ్యాయి. అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన అమ్మవారి దేవాలయాలు రంగురంగుల విద్యుత్‌ కాంతులతో దేదీప్యమానంగా శోభిల్లుతున్నాయి. రోజుకో అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమివ్వనున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానాల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.



ప్రత్యేక అలంకరణలో బాలాజీరావు పేటలోని కనక దుర్గమ్మ ఆలయం

మహనీయుల జీవితాలే పాఠాలుగా జీవిద్దాం

- ఎస్పీ ఏఆర్‌ దామోదర్‌



గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎస్పీ ఏఆర్‌ దామోదర్‌

ఒంగోలు టౌన్‌: సత్యం, అహింసలను బోధించిన మహాత్మాగాంధీ, నిజాయితీకి నిలువుటద్దంలా బతికిన లాల్‌ బహదూర్‌ శాస్త్రి జీవితాలను పాఠాలుగా అధ్యయనం చేసి వారి అడుగుజాడల్లో నడుద్దామని ఎస్పీ ఏఆర్‌ దామోదర్‌ చెప్పారు. బుధవారం నగరంలోని గాంధీ రోడ్డు, జిల్లా పోలీసు కార్యాలయంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మతసామరస్యంతో దేశ ప్రజలంతా కలిసి మెలసి సాగినప్పుడే వారికి నిజమైన నివాళి ఇచ్చినట్లవుతుందన్నారు. పోలీసులు జాతీయోద్యమ నాయకుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్‌ ఎస్పీలు ఎస్పీలు శ్రీధర్‌ రావు, కె.నాగేశ్వరరావు, ఏఆర్‌ డీఎస్పీ చంద్రశేఖర్‌, ఎస్బీ సీఐ రాఘవేంద్ర, ట్రాఫిక్‌ సీఐ పాండురంగారావు, వన్‌టౌన్‌ సీఐ నాగరాజు, ఆర్‌ఐలు సీతారామిరెడ్డి, రమేష్‌ కృష్ణన్‌, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్‌ పట్టివేత



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌తో ఎస్సై, ఏఎస్సై

నాగులుప్పలపాడు: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌ తెలిపారు. మండలంలోని చేకూరపాడు గ్రామానికి చెందిన ట్రాక్టర్‌లో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారని సమాచారం అందడంతో తనిఖీ చేశారు. ఇసుక తరలింపు అక్రమమేనని తేలడంతో ట్రాక్టర్‌ను నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌ తెలిపారు. తనిఖీల్లో ఏఎస్సై సుబ్బారావు పాల్గొన్నారు.